www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -320 బుధవారం 25 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతల లొంగుబాటు

### తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు కీలక నేతలు



- మావోయిస్టు పార్టీ సంస్థాగత నిర్మాణం పతనం
- రాష్ట్ర ప్రభుత్వ పునరావాస చర్యలతో లొంగుబాట్లు
- పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది
- వారు కూడా జనజీవన స్రవంతిలో కలవాలి: డీజీపీ
- డీజీపీ సమక్షంలో లొంగిపోయిన తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, బడే చొక్కారావు, నూనె నర్సింహారెడ్డి
- అనారోగ్యంతోనే రహస్య జీవితం వదిలాం..
- ప్రజా సమస్యలపై ఇకపైనా పోరాటాలు చేస్తాం: దేవ్‌జీ


హైదరాబాద్, **ఫిబ్రవరి24ప్రజావినికిడి**

తెలంగాణలో రూపుదిద్దుకున్న మావోయిస్టు విప్లవ పోరాటం ఇక్కడే ముగుస్తోందని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పునరావాస చర్యలను గమనించి మావోయిస్టులు లొంగిపోతున్నారని తెలిపారు. మంగళవారం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ సమక్షంలో దేవ్‌జీతోపాటు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న లొంగిపోయారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నలుగురు అగ్రనేతలు లొంగిపోవడం ద్వారా మావోయిస్టు పార్టీ అత్యున్నత సంస్థాగత నిర్మాణం పతనమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభ్యర్థన మేరకు లొంగిపోతున్న మావోయిస్టుల పునరావాసానికి కట్టుబడి ఉంటామని, వారి ప్రాణాలకు తమ ప్రాణాలు మిగతా 2లో...

## 14 ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా

### సేవా తీర్థ్‌లో తొలి కేంద్రకేబినెట్ నిర్ణయాలు

- దేశవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాకు ఆమోదం
- కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు గ్రీన్ సిగ్నల్
- భారత్‌ను ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు 'సేవా సంకల్ప్'
- రూ.12,236 కోట్లతో రైల్వే, మెట్రో సహా పలు మౌలిక ప్రాజెక్టులకు ఆమోదముద్ర



**న్యూఢిలీఫిబ్రవరి24ప్రజావినికిడి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం మంగళవారం పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. నూతనంగా ప్రారంభమైన 'సేవా తీర్థ్' సముదాయంలో జరిగిన ఈ తొలి సమావేశంలో, దేశవ్యాప్తంగా బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా అందించడం, కేరళ పేరును 'కేరళం'గా మార్చడం సహా అనేక కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. దీంతో పాటు, రాబోయే రోజుల్లో భారత్‌ను ప్రపంచంలోని మూడు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలబెట్టడమే లక్ష్యంగా 'సేవా సంకల్ప్' పేరిట ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. నేడు 'సేవా తీర్థ్' ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశం దేశ ప్రగతి ప్రయాణంలో మిగతా 2లో...

## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

### ఆరోగ్య, బీమా పథకాలపై హర్షం

### సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



హైదరాబాద**ప్రజావినికిడి** ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలోతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## మీ అరచాకాలను ఇక సహించేది లేదు

### మా నేతలను జైలులో పెడితే భయపడబోం

### నీకూ అదే గతి పట్టక తప్పదు రేవంత్

### బాల్క సుమన్‌ను జైలులో పరామర్శించిన కెటిఆర్



ఆదిలాబాద్,**ప్రజావినికిడి**

ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు మిగతా 2లో...

## సీఎస్ విజయానంద్‌పై హైకోర్టు ఆగ్రహం



- ఆయన వైఖరి కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది
- సుమోటో ధిక్కరణ కేసు ఎందుకు నమోదు చేయకూడదో నేడు కోర్టుకు హాజరై వివరణ ఇవ్వండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు ఆదేశం

**అమరావతి, ప్రజావినికిడి**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌పై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. మెయిన్స్ జవాబుపత్రాల మూ ల్యాంకనంలో అక్రమాల ఆరోపణల నేపథ్యంలో గ్రూప్-1 (2018 నోటిఫికేషన్) ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను మిగతా 2లో...

## ప్రధాని తన ఇమేజ్ కోసమే ఒత్తిడికి తలొగ్గారు: రాహుల్ గాంధీ

- వాణిజ్య ఒప్పందంతో దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ
- రైతులు, టెక్స్‌టైల్ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన
- భోపాల్ సభతో దేశవ్యాప్త కిసాన్ సమ్మేళన్‌లకు కాంగ్రెస్ శ్రీకారం




2లో.

## కుమ్మెర మల్లన్న జాతరలో పసికందు మృతిపై ఎన్‌హెచ్‌ఆర్సీ కేసు



## తెలంగాణ విమానాశ్రయ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష

- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడితో కిషన్‌రెడ్డి భేటీ
- వరంగల్, ఆదిలాబాద్, పెద్దపల్లి విమానాశ్రయాలపై చర్చ



**న్యూఢిలీ ప్రజావినికిడి** తెలంగాణలోని వివిధ విమానాశ్రయ ప్రాజెక్టుల పురోగతిపై కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్‌రెడ్డి సమీక్షించారు. రాజీవ్‌గాంధీ భవన్‌లోని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడి కార్యాలయంలో మంగళవారం ఆయనతో కిషన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలోని విమానాశ్రయాల అభివృద్ధిపై పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్‌కుమార్, ఎయిర్‌పోర్ట్స్ మిగతా 2లో...

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

- ఏపీ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం
- ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ శాఖ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
- ధృవీకరణ పత్రాలున్న దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి గ్రీన్ సిగ్నల్
- విశాఖలో రూ. 2,387 కోట్లతో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా పలు పర్యాటక, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు పచ్చజెండా
- కల్తీ పాలు, డయేరియా ఘటనలపై సీఎం సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం

2లో.



# ప్రధాని తన ఇమేజ్ కోసమే ఒత్తిడికి తలొగ్గారు: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీఫిబ్రవరి24ప్రజావినికిడి**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం కోసం ప్రధాని మోదీ దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, అమెరికా ఒత్తిడికి పూర్తిగా లొంగిపోయారని ఆయన ఆరోపించారు. మంగళవారం భోపాల్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'మహా కిసాన్ సమ్మేళన్'లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ ఒప్పందం ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారత్ అమెరికా నుంచి రూ.9 లక్షల కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేయాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ పరిశ్రమలు, ముఖ్యంగా వ్యవసాయ, టెక్స్‌టైల్ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "టెక్స్‌టైల్ రంగాన్ని ఇప్పటికే నాశనం చేశారు. బంగ్లాదేశ్‌కు సున్నా శాతం సుంకాలు ఇచ్చిన అమెరికా, తమ నుంచి పత్తి కొనాలంటూ భారత్‌పై ఒత్తిడి తెస్తోంది" అని రాహుల్ విమర్శించారు."తన రాజకీయ భవిష్యత్తును, వ్యక్తిగత ఇమేజ్‌ను కాపాడుకోవడానికే నరేంద్ర మోదీజీ ఒత్తిడికి తలొగ్గారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రధానిని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందానికి సంబంధించి ఈమెయిళ్లు, వీడియోలతో సహా కీలక ఆధారాలు తన వద్ద ఉన్నాయని, వాటిని ఇంకా బయటపెట్టలేదని ఆయన తెలిపారు.భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా తలపెట్టిన కిసాన్ సమ్మేళనాలకు ఈ సభతో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా పాల్గొన్నారు. ఈ ఒప్పందం వల్ల పత్తి, సోయాబీన్, మొక్కజొన్న వంటి పంటలకు ప్రమాదం వాటిల్లుతుందని, రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో త్వరలో ఇలాంటి సభలు నిర్వహించనున్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

**ఏపీ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం**

అమరావతి, **ప్రజావినికిడి** ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామ స్థాయి వరకు చేరేలా మంత్రులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. మంత్రులు తమ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ఏడాది పొడవునా ప్రజల్లో తిరిగి చేసే సేవలను అసెంబ్లీలో ఒకరోజు సమర్థంగా వివరించగలిగితే, అది ప్రతి ఇంటికీ చేరినట్లే అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి రోజూ ఒక పరీక్షలాంటిదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అసెంబ్లీలో తమ శాఖలపై పూర్తి అవగాహనతో సమాధానాలు ఇవ్వాలని, స్టేట్మెంట్లు స్పష్టంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. శాఖలపై మరింత పట్టు సాధించి ప్రజలకు సరిగ్గా వివరించాల్సిన బాధ్యత మంత్రులదేనని స్పష్టం చేశారు. వికలాంగుల ధ్రువపత్రాలు కలిగిన వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే ఈ నెల 28న సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. అదే రోజు అసెంబ్లీకి సెలవు ఇవ్వాలని కూడా నిర్ణయించారు. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా రాజకీయాలకే పరిమితమవుతోందని సీఎం విమర్శించారు. అసెంబ్లీ చర్చలు అర్థవంతంగా ఉండాలని, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శ్రీకాకుళంలో డయేరియా కేసులు, రాజమండ్రిలో కల్తీ పాలు ఘటనలకు సంబంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని హెచ్చరించారు. అలాగే మంత్రులు, ఎమ్మెల్యేల ప్రసంగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో విశ్లేషిస్తున్నామని సీఎం వెల్లడించారు. అసెంబ్లీలో ఎవరు ఎలా మాట్లాడుతున్నారో, ప్రజలకు ఎంత ఉపయోగపడుతున్నారో పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అంతా సమర్థవంతంగా పనిచేయాలని సీఎం పిలుపునిచ్చారు.

# తెలంగాణ విమానాశ్రయ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష

**మొదటిపేజీ తరువాయి**
అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ విపిన్‌కుమార్‌తో కలిసి సమగ్రంగా చర్చించారు. వరంగల్, ఆదిలాబాద్, పెద్దపల్లి సహా తెలంగాణలో ప్రతిపాదిత, పనులు జరుగుతున్న విమానాశ్రయ ప్రాజెక్టులపై విస్తృతస్థాయిలో కేంద్రమంత్రులు చర్చించారు. ప్రాజెక్టుల వేగవంతమైన అమలుకు అవసరమైన చర్యలు, కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం వంటి అంశాలపై లోతైన సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా.. వేగంగా పూర్తయ్యేలా.. సమయానుకూలంగా సమీక్ష నిర్వహించాలని ఇద్దరు మంత్రులు నిర్ణయించారు. వరంగల్ విమానాశ్రయం విషయంలో మొత్తం 953 ఎకరాల భూమి విమానాశ్రయం కోసం అందుబాటులోకి వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. దీంతో 2,500 మీటర్ల రన్‌వే నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వచ్చే జూన్‌లో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని అధికారులు చెప్పారు. మరోవైపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం కోసం భూసేకరణ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని, అయితే రన్‌వే నిర్మాణానికి రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న ప్రస్తుత భూమిని వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. పెద్దపల్లిలో విమానాశ్రయం కోసం 980 ఎకరాల భూమిని గుర్తించామని.. దీనికి సంబంధించిన ఫీజిబిలిటీ స్టడీ కూడా జరుగుతున్నట్లు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో విమానాశ్రయ మౌలిక వసతుల అభివృద్ధికి సంపూర్ణ మద్దతు అందించేందుకు కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు.

# కేరళ ఇకపై కేరళం..

**పేరు మార్పు ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ మేరకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో కేరళ ప్రజల చిరకాల డిమాండ్ నెరవేరనుంది.మలయాళ భాషలో కేరళ రాష్ట్రాన్ని 'కేరళం' అనే పిలుస్తారు. ఈ స్థానిక ఉచ్చారణకు అనుగుణంగా అధికారిక పేరును కూడా మార్చాలని కోరుతూ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని ప్రభుత్వం 2024 జూన్ 24న శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఈ ప్రతిపాదనకే ఇప్పుడు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. గతంలో 2023లోనూ ఇలాంటి తీర్మానం చేసిన విషయం తెలిసిందే.కేంద్ర మంత్రివర్గం ఆమోదం తర్వాత ఈ ప్రక్రియ మరో దశకు చేరుతుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, రాష్ట్రపతి 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను రాష్ట్ర శాసనసభ అభిప్రాయం కోసం పంపుతారు. అక్కడి నుంచి ఆమోదం లభించాక, ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత రాజ్యాంగ సవరణ ద్వారా పేరు మార్పు అధికారికంగా అమల్లోకి వస్తుంది.వచ్చే ఏప్రిల్-మే నెలల్లో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ నిర్ణయం వెలువడటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# కుమ్మెర మల్లన్న జాతరలో పసికందు మృతిపై



# ఎన్‌హెచ్‌ఆర్సీ కేసు

**నాగర్‌కర్నూలప్రజావినికిడి** కుమ్మెర మల్లన్న జాతర ఘటనలో రెండు నెలల పసికందు మృతి చెందిందనే వార్తలపై జాతీయ మానవ హక్కుల కమిషన్( ఎన్‌హెచ్ఆర్సీ) స్పందించింది. వినోద్ అనే న్యాయవాది ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసింది. కుమ్మెర మల్లన్న జాతర ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్సీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి సంబంధిత ఆధారాలను అందజేసినట్లు న్యాయవాది వినోద్ తెలిపారు. ఇక, కుమ్మెర గ్రామ

# దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతల లొంగుబాటు

**మొదటిపేజీ తరువాయి**
అడ్డువేసి కాపాడుతామని ప్రకటించారు. గతేడాది నుంచి నేటి వరకు నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, 26 మంది జిల్లా కమిటీల సభ్యులు, 85 మంది ఏరియా కమిటీ సభ్యులతోపాటు 460 మంది మావోయిస్టు పార్టీ కార్యకర్తలు కలిపి మొత్తం 591 మంది లొంగిపోయారని వెల్లడించారు. లొంగుబాటే కాకుండా తెలంగాణ ఎస్ఐబీ తీసుకున్న చర్యల వల్ల వీరు ఆయుధాలు కూడా అప్పగించారని, మొత్తం 142 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మావోయిస్టు పార్టీ సంస్థాగత నిర్మాణం కుప్పకూలే దిశగా సాగుతుందన్న విషయాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు.

### కేంద్ర కమిటీలో మరో ముగ్గురే..

మావోయిస్టులకు మద్దతిచ్చే వర్గాలు క్షీణించడం, క్యాడర్ల కదలికలపై పరిమితులు పెరగ డం, నిరంతర కూంబింగ్ చర్యలు, సిద్ధాంతపరమైన అసంతృప్తి నేపథ్యంలో.. మిగిలిన వారిలోనూ తీవ్రమైన అంతర్మథనం జరుగుతోందని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. ఇంకా కేంద్ర కమిటీలో ముగ్గురు సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు, మిసిర్ బెస్రా, నరహరి ఉన్నారని, వీరిలో లక్ష్మణరావు అడవుల్లో లేరని, ఆయన వృద్ధాప్య సమస్యలతో ఎక్కడో చికిత్స పొందుతున్నట్లుగా సమాచారం ఉందని తెలిపారు. లక్ష్మణరావు, ఆయన భార్య జోడేబాయి కూడా ముందుకొచ్చి లొంగిపోతే వారికి మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది వివిధ క్యాడర్లలో పలు రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని, వారంతా కూడా త్వరగా వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. అగ్రనేతల లొంగుబాటు విషయంలో చొరవ చూపి మానవతా దృక్పథంతో చర్యలు తీసుకున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) ఐజీ సుమతి, ఆమె సిబ్బందిని డీజీపీ అభినందించారు. ఇదిలా ఉండగా.. త్వరలో మావోయిస్టు పార్టీలోని వివిధ క్యాడర్లకు చెందిన 50 మందికి పైగా ఆయుధాలతో లొంగిపోనున్నట్లు సమాచారం.

### 44 ఏళ్లు అడవిలోనే.. చంద్రబాబుపై దాడి కేసులో కీలకం..

మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్ ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ అప్రకటిత కార్యదర్శిగా కొనసాగుతూ.. సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇన్‌చార్జ్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్న కరీంనగర్ జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి లొంగుబాటు మావోయిస్టు ఉద్యమానికి పెద్ద షాక్‌గా ప్రజా సంఘాలు పేర్కొంటున్నాయి. 44 ఏళ్లు మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో కొనసాగిన తిరుపతి.. మిలిటరీ వ్యూహకర్త మాత్రమే కాకుండా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా పనిచేశారు. అలిపిరిలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో దేవ్‌జీ కీలకపాత్ర పోషించారు. దంతేవాడలో 2010లో జరిగిన 74 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల హత్యలోనూ దేవ్‌జీ పాత్ర ఉందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఇక మావోయిస్టు పార్టీలో 46 ఏళ్ల నుంచి వివిధ స్థాయిల్లో పనిచేసిన కరీంనగర్ జిల్లా వాసి మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడే కాకుండా.. పార్టీ తీసుకునే రాజకీయ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. పీపుల్స్ వార్ ద్వారా పార్టీలోకి వచ్చిన తర్వాత చర్చల సమయంలోనూ రాజిరెడ్డి కీలక పాత్ర వహించారు. ఒకటి రెండుసార్లు అరెస్టయినప్పటికీ బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత మళ్లీ అడవుల్లోకి వెళ్లి ఉద్యమంలో కొనసాగారు. పీపుల్స్‌వార్‌లో 2001లో ఏర్పాటు చేసిన సౌత్‌వెస్ట్ రీజినల్ బ్యూరో ఇన్‌చార్జ్ గా ఆయన పనిచేశారు. 2004లో పీపుల్స్‌వార్, ఎంసీసీఐ విలీనమై సీపీఐ మావోయిస్టు పార్టీగా ఏర్పడ్డాక పొలిట్ బ్యూరో సభ్యుడయ్యారు.

### ఎస్ఐబీకి అభినందనల వెల్లువ..

నాటి పీపుల్స్‌వార్ పార్టీ నేతలను, కార్యక ర్తలను ట్రాకింగ్ చేసి ఆపరేషన్‌లో ఉన్న గ్రేహౌండ్స్ బలగాలకు దిక్సూచిగా పనిచేయడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎవీసఐబీ) అటు పీపుల్స్‌వార్, తర్వాత మావోయిస్టుల కదలికలను గుర్తించడంలో కీలకపాత్ర పోషించింది. మావోయిస్టు పార్టీని ముగింపు దశకు తీసుకురావడంలో ఎస్ఐబీ పాత్రను కేంద్ర ఉన్నతాధికారులు ప్రశంసించారు. ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులపై కేంద్రం ఉక్కుపాదం మోపగా, పునరావాస ప్యాకేజీ, ప్రాణాలను కాపాడుతామని భరోసా ఇస్తూ ఎస్ఐబీ పావులు కదపడంతో ఇతర రాష్ట్రాలకు చెందిన మావోయిస్టులు సైతం ఇక్కడికి వచ్చి లొంగిపోయారు. ఎస్ఐబీ ఏర్పడినప్పటి నుంచి వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా 5,865 మంది మావోయిస్టులు లొంగిపోగా, 14,078 మావోయిస్టులను అరెస్టు చేశారు. 1289 మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో మరణించారు. 1057 ఎన్‌కౌంటర్ ఘటనలు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 23 మంది కేంద్ర కమిటీ సభ్యులను ట్రాకింగ్ చేస్తూ రంగంలో దిగిన తెలంగాణ ఎస్ఐబీ బృందం తీసుకున్న చర్యల వల్ల ఏడుగురు కేంద్ర కమిటీ సభ్యులు అరెస్టయ్యారు. మరో ఏడుగురు లొంగిపోయారు. పార్టీ సారథి బస్వరాజ్‌తోపాటు 9మంది కేంద్ర కమిటీ సభ్యులు ఎన్‌కౌంటర్లలో మరణించారు.

### రూ.90 లక్షల రివార్డు..

లొంగిపోయిన నలుగురు మావోయిస్టు నేతలపై ఉన్న రివార్డు మొత్తాన్ని డీజీపీ శివధర్‌రెడ్డి వారికి అందజేశారు. తిరుపతి, రాజిరెడ్డికి ఒక్కొక్కరిపై రూ.25 లక్షల చొప్పున ఉన్న రివార్డును, చొక్కారావు, నర్సింహారెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున ఉన్న రివార్డును కలిపి మొత్తం రూ.90 లక్షలను వారికి అందజేశారు. వీరికి పునరావాస పథకం ద్వారా అందే ఇతరత్రా అన్ని ప్రయోజనాలనూ త్వరలో అందిస్తామని తెలిపారు.

# మీ అరచాకాలను ఇక సహించేది లేదు



**మొదటిపేజీ తరువాయి**
జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీల లోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు. నిజాయితీగా ఎన్నిక జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. అధికారుల ముసుగులో అధికార పార్టీకి వత్తాసు పలికే వారిని వదలం. క్యాతన్‌పల్లిలో మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై సైతం కేసు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నది. అధికార పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు వస్తుంది. బాల్క సుమన్‌ను దగ్గరలో ఉన్న జైలులో పెట్టకుండా దూరంగా ఉన్న జైలులో పెట్టి.. దోమలు ఎక్కువగా ఉన్న గదిలో ఉంచి వేధిస్తున్నారు. వీటన్నింటిని గుర్తుపెట్టుకుంటాం' అని వార్నింగ్ ఇచ్చారు.

# 14 ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా

**మొదటిపేజీ తరువాయి**
ఒక కొత్త అధ్యాయానికి నాంది అని కేబినెట్ అభివర్ణించింది. వలసవాద గతం నుంచి ఆత్మవిశ్వాసంతో కూడిన నవ భారతం వైపు సాగుతున్న ప్రయాణానికి ఈ నూతన పరిపాలనా కేంద్రం ఒక శక్తివంతమైన చిహ్నమని తీర్మానంలో పేర్కొన్నారు. 'సేవా తీర్థ్' అనే పేరు సేవ, బాధ్యత, అంకితభావాలకు ప్రతిరూపమని, ఇక్కడ పరిపాలనను ఒక పవిత్ర యాత్రగా భావిస్తామని వివరించారు. ఈ సమావేశంపై ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ.. "స్వదేశీ ఆలోచన, ఆధునిక దృక్పథం, 140 కోట్ల ప్రజల అపార సామర్థ్యంతో భారతదేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు సంకల్పం చేశాం" అని తెలిపారు.ఈ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాల్లో భాగంగా, బాలికల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ దేశవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిరోధక (హెచ్‌పీవీ) 'గర్దాసిల్' టీకాను అందించే కార్యక్రమానికి పచ్చజెండా ఊపారు. అదేవిధంగా, కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చే ప్రతిపాదనను కూడా కేబినెట్ ఆమోదించింది. మౌలిక సదుపాయాల కల్పనకు ఊతమిస్తూ సుమారు రూ.12,236 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో అహ్మదాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు, జబల్‌పూర్ రైల్వే లైన్ డబ్లింగ్ పనులు ఉన్నాయి. వీటితో పాటు దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసే సంస్కరణలకు కూడా ఆమోదం లభించింది. ప్రభుత్వ పరిపాలన అధికార కేంద్రంగా కాకుండా, ప్రజల సాధికారతకు కేంద్రంగా పనిచేయాలని 'సేవా సంకల్ప్' తీర్మానంలో స్పష్టం చేశారు. 'నాగరిక దేవో భవ' (పౌరుడే దైవం) అనే సూత్రాన్ని పాటిస్తూ, ప్రతి నిర్ణయం 140 కోట్ల ప్రజల సేవకే అంకితమవుతుందని పేర్కొన్నారు. గత దశాబ్దంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకురావడాన్ని గుర్తుచేస్తూ.. 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' వేగంతో భారత్‌ను త్వరలోనే ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక శక్తిగా నిలబెట్టేందుకు దృఢ సంకల్పం తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం మీద, ఈ సమావేశం 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా ఒక బలమైన పునాది వేసిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సీఎస్ విజయానంద్‌పై హైకోర్టు ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి**
కీలక పోస్టుల నుండి అప్రాధాన్యత పోస్టులకు మార్చాలని ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేసి, రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు నివేదిక సమర్పించకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సీఎస్ వ్యవహారశైలి కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని వ్యాఖ్యానించింది. ఆయనపై సుమోటో కోర్టుధిక్కరణ కేసు ఎందుకు నమోదు చేయకూడదో బుధవారం కోర్టు ముందు వివరణ ఇవ్వాలని సీఎవీసను ఆదేశించింది. విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ మేరుకు న్యాయమూర్తులు జస్టిస్ బట్టుదేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మ ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. 2018లో ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా 169 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష జవాబుపత్రాల మూల్యాంకనంలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని హైకోర్టు సింగిల్ జడ్జి నిర్ధారించారు. 2022 మే26న ఏపీపీఎస్సీ ఇచ్చిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను రద్దు చేశారు. తాజాగా మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని, ఎంపిక ప్రక్రియను ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశిస్తూ 2024 మార్చి 13న తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఏపీపీఎస్సీ, ఉద్యోగాలు పొందిన కొందరు అభ్యర్థులు హైకోర్టులో అప్పీల్ చేశారు. అప్పీళ్లపై ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం.. పలువురు అభ్యర్థుల అనుబంధ పిటిషన్లను పరిష్కరించింది. జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాల ఆరోపణల్లో వాస్తవాలను తేల్చేందుకు సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అలాగే ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులందరినీ తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు కీలక పోస్టుల నుండి అప్రాధాన్యత పోస్టులకు మార్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# అక్రమ నిర్మాణం సీజ్..

## అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తే సీజ్ తప్పదు: డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు..


**ప్రజావినికిడి,(తార్నాక):**
మెట్టుగూడ సర్కిల్ పరిధిలోని అడ్డగుట్ట డివిజన్ నందు రహదారిపై రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని 4 అంతస్తులు అక్రమంగా నిర్మించారు. దీనిపై స్థానికుల నుండి అనేక ఫిర్యాదులు రావడంతో పాటు పలు పత్రికలలో కథనాలు రావడంతో అధికారులు ఇప్పుడు మేల్కొని అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేశారు. నిర్మాణ సమయంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులు భారీగా లంచాలు తీసుకొని సహకరించారని నిర్మాణం పూర్తి అయిన తర్వాత తిరిగి సీజ్ చేయడం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ సమయంలోనే అడ్డుకోకుండా లంచాలు తీసుకొని మౌనంగా ఉండడంతో పాటు వాళ్లకు పూర్తిగా




సహకరిస్తున్నారని జిహెచ్ఎంసి పరిధిలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారుల అవినీతి దందా జోరుగా సాగుతోందని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైన అక్రమ నిర్మాణాలపై నిర్మాణ దశ నుండి కఠినంగా వ్యాకరించాలని కోరుతున్నారు. ఇదే విధంగా సీజ్ చేసిన భవనాలు వారం రోజులలో సీజ్ పట్టీలను ఫ్లెక్సీని తొలగించి రాజకీయ నాయకుల అండదండలతో తిరిగి ప్రారంభం అవుతున్నాయని అందులో అధికారులకు కావలసిన మామూళ్ళు అందుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్ పరీక్షలపై రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్




**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
ఈ నెల 25వ తేదీ బుధవారం నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎలాంటి చిన్న తప్పిదాలకు తవ్వివకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత ఆర్డీఓలు, ఎంపిడిఓలు, ఆర్.సి.లు,పోలీస్ శాఖ అధికారులు, విద్యుత్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షలపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ బుధవారం నుండి మార్చ్ 18వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు. ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 200 పరీక్షా కేంద్రాల ద్వారా 84,301 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 70,171 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు, జిల్లాలో మొత్తం 1,54,472 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని,మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని,పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు,ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్ష కేంద్రాల్లోకి ఎవ్వరూ కూడా మొబైల్ ఫోన్స్ తీసుకెళ్లకూడదని, విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికాలు, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకుండా పరిశీలించాలని సూచించారు.
ఈ సమావేశంలో ఆర్డీఓలు జగదీశ్వర్ రెడ్డి, అనంత్ రెడ్డి, సరిత,మున్సిపల్ కమిషనర్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితా దేవి,పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు,ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలుసుకొని
# వారి సమస్యలు తెలుపుకున్న పలు కాలనీ వాసులు..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
మంగళవారం రోజు చంపాపేట్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీవాసులు శ్రీనిధి కాలనీవాసులు పలు సమస్యల మీద ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలు సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దానిలో భాగంగా సుధీర్ రెడ్డి పలువురు అధికారులను వారి కార్యాలయంకు పిలిపించారు. కాలనీవాసులు మాట్లాడుతూ, దుర్గనగర్ హనుమాన్ దేవాలయం నందు గతంలో 8 ఇంచుల డ్రైనేజ్ లైన్ మంజూరు కావడం జరిగింది. ప్రస్తుత జనాభాకు అది సరిపోదని కావున ఒక ఫీట్ డ్రైన్ లైన్ మంజూరు చేయాలని కోరారు. అలాగే శ్రీనిధి కాలనీ అదేవిదంగా దుర్గనగర్ మధ్యలో నూతన రోడ్డు మంజూరు కావడం జరిగింది. అయితే అట్టి రోడ్డు నందు



డ్రైన్స్ సమస్యలు ఉన్నాయని అలాగే పలు మ్యాన్ హోల్స్ విరిగిపోవడం జరిగిందని కావున నూతన మ్యాన్ హోల్స్ నిర్మించి డ్రైన్స్ నందు పేరుకుపోయిన సిల్ట్ తీయాలని కోరారు. అలాగే అదే రోడ్డు నందు దాదాపు 60 ఫీట్ల నూతన వాటర్ లైన్స్ మంజూరు చేయాలని కోరారు. రోడ్డు మధ్యలో కరెంటు స్తంభాలు ఉన్నాయని వాటిని పక్కకు తరలించాలని కోరారు. వాటి అనంతరం నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే దుర్గనగర్ ప్రధాన ద్వారం ఆర్చి వద్ద వృధాగా పక్కపక్కనే రెండు స్తంభాలు ఉన్నాయని వాటిని అక్కడ నుంచి తొలగించాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి అక్కడే ఉన్న అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, వెంటనే అట్టి సంబంధించిన ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి తగు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, అతి త్వరలోనే పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కార్తిక్,రమ్యభారతి,పర్వతాలు,సురేష్,భారస నాయకులు గండికోట శ్రీనాద్,ఉమమహేశ్వర్, కాలనీవాసులు వంగ జగన్నాథ్ రెడ్డి,వెంకటేష్,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత సమాజానిర్మానానికి కృషి చేద్దాం

### సీఐ విజయ్ కుమార్..
### షాద్ నగర్ కిలో గంజాయి పట్టివేత..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణంలో కిలో గంజాయి పట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సీఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బిహార్ ప్రాంతానికి చెందిన రాజన్ చౌదరి(30), ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన శివమ్ యాదవ్(24) లు ఇద్దరు కలిసి గత కొంత కాలంగా ఫరూక్ నగర్ ప్రాంతంలో ఉంటూ లేబర్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారనిఅయితే వీరికి




ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన సంతు అనే అతనితో పరిచయం ఏర్పడి గుట్టు చప్పుడు కాకుండా గంజాయి తీసుకువచ్చి ప్యాకెట్ ల రూపంలో తయారు చేసి అమ్ముతున్నారని, ఈ 24 న తన సిబ్బంది షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ తెలంగాణ చౌరస్తా వద్ద వాహనాల తనికి నిర్వహిస్తుండగా రాజన్ చౌదరి, శివమ్ యాదవ్ లు ఇద్దరు ఒక బ్యాగ్ పట్టుకొని అనుమానాస్పదంగా తిరుగుతున్నారని దీంతో అనుమానం వచ్చిన పోలీసులు బ్యాగ్ ను చెక్ చేయగా అందులో గంజాయి పట్టుబడిందని దీంతో ఇద్దరి నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కిలో గంజాయి నీ సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. మరో నిందితుడు ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన సంతు పరారీలో ఉన్నాడని తెలిపారు. నిందితులను రిమాండ్ కు తరలిస్తామని పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సై శ్రీకాంత్ తదితరులున్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష

**ప్రజావినికిడి ,(నాగోల్):**
పోక్సో కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్టు నాగోల్ పోలీసులు వెల్లడించారు. మల్కాజిగిరి సిటీ కమిషనరేట్ పరిధిలోని నాగోల్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో ఈ తీర్పు వెలువడింది. నాగోల్ లోని త్యాగరాయ నగర్ కాలనీకి చెందిన కమ్మరి సాయి కుమార్ (26) అనే వ్యక్తి మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించిన ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. కేసును విచారించిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట్రాక్ కోర్టు పూర్తి ఆధారాలను పరిశీలించి



నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అదనంగా రూ.10 వేల జరిమానా విధిస్తూ, బాధితురాలికి రూ. యాభై వేలు పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం న్యాయమూర్తి పద్మావతి తీర్పు వెల్లడించారు. పిల్లలపై లైంగిక వేధింపుల కేసుల్లో కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన యూసఫ్ ఉద్దీన్
# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ పట్టణం లో ఫరూక్ నగర్ లో యూసఫ్ ఉద్దీన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిల్లి శారద శేఖర్,మాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ జూపల్లి



శంకర్,మాజీ ఎంపిటిసి రవీందర్,బీఆర్ఎస్ నాయకులు బిలాల్,సరఫరాజ్ ఖలీద్ బిక్షపతి,సర్పంచ్ రవీందర్ రెడ్డి,దినేష్ సాగర్,శివ చారి,పిల్లి సాయి,సురేష్, వెంకటేష్,ప్రశాంత్ శ్రీను,వెంకట్, చంటి, శేఖర్,అనిల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాకాంక్షలు
## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. విద్యార్థులు ఈ దశ వరకు చేరుకోవడం మీ కృషి,పట్టుదల ఫలితం,పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనండి, ప్రశ్నపత్రాన్ని శాంతంగా చదివి,సమయాన్ని సక్రమంగా వినియోగించండి. మీకు తెలిసిన విషయాలను ఆత్మవిశ్వాసంతో రాయండి. ఒత్తిడికి లోనుకాకుండా,సానుకూల



దృక్పథంతో ముందుకు సాగండి. మీ కృషికి తగిన ఫలితాలు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ భవిష్యత్తు విజయాలతో నిండిపోవాలని ఆశిస్తూ ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీఅభినందనలు శుభాకాంక్షలు అని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెలియజేశారు.

# హైదరాబాద్‌లో కల్తీ టీ పౌడర్ రాకెట్
# గుట్టు రట్టు చేసిన పోలీసులు..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
హైదరాబాద్‌లో కల్తీ టీ పౌడర్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. టాస్క్‌ఫోర్స్,వెస్ట్ జోన్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి నిందితుడైన ఫతేనగర్ నివాసి జగన్నాథ్ బిష్ణోయ్‌ను అరెస్ట్ చేశారు. కోకోపీట్, బెల్లం నీరు, సింథటిక్ ఫుడ్ కలర్స్‌తో కల్తీ టీ పొడిని జగన్నాథ్ తయారు చేస్తున్నాడు. ఒక కిలో టీ పౌడర్ తయారీ కోసం 50 గ్రా. కోకోపీట్ మిశ్రమం ఉపయోగిస్తున్నాడు. అలాగే సన్‌సెట్ ఎల్లో, టార్ట్రాజిన్ రంగులను వినియోగిస్తున్నాడు. దాడులకు పాల్పడిన పోలీసులు నిందితుడి వద్ద నుంచి 120 కిలోల కలర్ మిక్స్‌డ్ టీ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 30 కిలోల నేచురల్ టీ పౌడర్,138 కిలోల కోకోపీట్ మిక్స్,800 గ్రా. సన్‌సెట్ కలర్, 700 గ్రా. టార్ట్రాజిన్ స్వాధీనం చేసుకున్నారు. జగన్నాథ్ ఈ కల్తీ టీ పౌడర్‌ను స్థానిక టీ స్టాల్స్,డీలర్లకు అధిక ధరకు సరఫరా చేస్తున్నాడు.

# విలేకరులు కావలెను

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

షాద్ నగర్ నియోజవర్గంలో ప్రజావినికిడి దినపత్రికలో పనిచేయడానికి అర్ సి ఇన్చార్జిషాద్ నగర్ టౌన్ రిపోర్టర్ మండలల వారీగా రిపోర్టర్ లు కావలెను..

ఆసక్తి కలవారు ఈ నెంబర్ కు కాల్ చేయగలరు.
8978701613. 7013016545


# షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మద్యం బాటిల్ ప్రత్యక్షం..

**కొబ్బరి బోండాలకు అనుమతులు లేవు కానీ కోటర్ సీసాలకు.?-నిబంధనలు కేవలం బోర్డులకేనా.?**
**ప్రమాదకరంగా మారిన బయో మెడికల్ వేస్ట్. -ఆసుపత్రిలో పలుచోట్ల దర్శనమిస్తున్న ఇంజక్షన్లు మెడికల్ వేస్టేజ్..**










**ప్రజావినికిడి,(షాద్‌నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ప్రాణదానం చేయాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి, అధికారుల నిర్లక్ష్యం వల్ల రోగాలకు నిలయంగా మారుతోంది. షాద్‌నగర్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (జఌజ) లో పారిశుధ్యం పడకేసింది. నిబంధనల పేరుతో సామాన్యులను ఇబ్బంది పెడుతున్న అధికారులు, ఆసుపత్రి లోపల జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను మాత్రం గాలికొదిలేశారు.

## నిబంధనలు కేవలం బోర్డులకేనా.?

ఆసుపత్రి లోపలికి కొబ్బరిబోండాలను తీసుకురాకూడదని పెద్ద పెద్ద బోర్డులు పెట్టిన యాజమాన్యం, అదే ఆసుపత్రి రెండో అంతస్తులో దర్శనమిస్తున్న మద్యం సీసాలను ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోగులు కోలుకోవడానికి తాగే కొబ్బరినీళ్లపై ఉన్న నియమం, మందు బాటిళ్లపై లేదా? అని పౌరులు మండిపడుతున్నారు.

## ప్రమాదకరంగా మారిన బయో మెడికల్ వేస్ట్

ఆసుపత్రి ఆవరణలో ఎక్కడ చూసినా వాడిన ఇంజక్షన్ సూదులు, సిరంజీలు, మెడికల్ క్రీములు కుప్పలుగా పడి ఉన్నాయి. నిబంధనల ప్రకారం వీటిని సురక్షితంగా ధ్వంసం చేయాలి, కానీ ఇక్కడ మాత్రం బహిరంగంగా పడేయడం వల్ల చిన్నారులకు, రోగులకు ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం పొంచి ఉంది. స్వచ్ఛ భారత్ నినాదం ఈ ఆసుపత్రి గడప కూడా దాటలేదని ఇక్కడి పరిస్థితులు చూస్తుంటే అర్థమవుతోంది.

## బాధ్యులపై వేటు పడాల్సిందే!

ఆసుపత్రిలో మద్యం బాటిళ్లు ఎలా వచ్చాయి? సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారు? పారిశుధ్యం నిర్వహించాల్సిన వారు నిద్రిస్తున్నారా? అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలివరణలో ఎక్కడ చూసినా వాడిన ఇంజక్షన్ సూదులు, సిరంజీలు, మెడికల్ క్రీములు కుప్పలుగా పడి ఉన్నాయి. నిబంధనల




ప్రకారం వీటిని సురక్షితంగా ధ్వంసం చేయాలి, కానీ ఇక్కడ మాత్రం బహిరంగంగా పడేయడం వల్ల చిన్నారులకు, రోగులకు ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం పొంచి ఉంది. స్వచ్ఛ భారత్ నినాదం ఈ ఆసుపత్రి గడప కూడా దాటలేదని ఇక్కడి పరిస్థితులు చూస్తుంటే అర్థమవుతోంది.


## బాధ్యులపై వేటు పడాల్సిందే!


ఆసుపత్రిలో మద్యం బాటిళ్లు ఎలా వచ్చాయి? సెక్యూరిటీ సిబ్బంది ఏం ? పారిశుధ్యం నిర్వహించాల్సిన వారు నిద్రిస్తున్నారా? అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163బి ఎన్ ఎస్ ఎస్ అమలు




**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహించనున్న వార్షిక పరీక్షల నేపథ్యంలో,ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు మరియు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడటానికి పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు,ఐపీఎస్ ఆంక్షలు విధించారు.
**ముఖ్య ఆదేశాలు:**పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుంపులుగా చేరడం నిషేధించబడింది.
ఈ ఆంక్షలు 25-02-2026 ఉదయం 06:00 గంటల నుండి 18-03-2026 సాయంత్రం 06:00 గంటల వరకు అమలులో ఉంటాయి.
ఈ ఆదేశాలను ఉల్లంఘించే వారిపై సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (గతంలో సెక్షన్ 144 సి ఆర్.పి సీ) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.
**మినహాయింపులు:**విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అధికారులు,హోంగార్డులు, మిలిటరీ సిబ్బంది,విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు మరియు అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆంక్షలు వర్తించవు.
పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసులకు పూర్తి సహకారం అందించవలసిందిగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# బడుగు బలహీన వర్గాలుగా పుట్టడం మా తప్పా..

**కుల దురహంకారం నశించాలి.. -బీసీ జనసేన ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లో ధర్నా కార్యక్రమం..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో అగ్రవర్ణాల దాడికి బలైపోయి ఒక చిన్నారి జీవితం విషాదాంతంగా ముగియడం అందరికీ తెలిసిన విషయమే. చిన్నారి మృతికి నిరసనగా ఇప్పటికే పలు సంఘాలు ధర్నా కార్యక్రమాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించి చిన్నారి మృతికి కారణమైన వారిని శిక్షించాలని, చిన్నారి తల్లిదండ్రులకు న్యాయం జరగాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న విషయం మనకు అందరికీ విధితమే.
కుమ్మెర జాతరలో చిన్నారి మృతికి నిరసనగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ ధర్నా కార్యక్రమం బీసీ జాతీయ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ రాగ్యా ఆధ్వర్యంలో ఆర్. కృష్ణయ్య జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి స్రవంతి రాజ్,నియోజకవర్గం అధ్యక్షురాలు జక్కుల జలజ,రాజేందర్‌తదితరులు పాల్గొని నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీలుగా పుట్టడం మా తప్పా అంటూ ప్రశ్నిస్తూ,ఈ కుల దురహంకారం నశించాలని చిన్నారి హత్యకు కారణమైన నిందితులను వెంటనే పట్టుకుని శిక్షించాలని,
చిన్నారి తల్లిదండ్రులకు న్యాయం జరగాలని వారు ప్రభుత్వాన్ని పోలీసులను కోరారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్- 2006 జిల్లాస్థాయి శిక్షణ తరగతులు



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
బిజెపి రాష్ట్ర మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన 'పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ - 2026' జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో పాల్గొనడం జరిగింది.
భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాలైన ఏకాత్మ మానవవాదం మరియు అంత్యోదయ లక్ష్యాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు, కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని నింపేందుకు ఈ కార్యక్రమం ఒక గొప్ప వేదికగా నిలిచింది. పార్టీని బూత్ స్థాయి నుండి మరింత బలోపేతం చేసే దిశగా జాతీయ మరియు రాష్ట్ర స్థాయి నేతలు అందించిన దిశానిర్దేశం ఎంతో స్ఫూర్తిదాయకం.దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తామని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి వారితోపాటు బిజెపి నాయకులు గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి,రావుల పృథ్వి చక్రధర్, భాస్కర్,నరేష్ గౌడ్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.


# అల్కాపురి బజాజ్ ఎలక్ట్రానిక్ లో ఘరానా మోసం..




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఎల్బీనగర్ నియోజకవర్గం లోని నాగోల్ అల్కాపురి బజాజ్ ఎలక్ట్రానిక్ లో ఘరానా మోసం చేశారంటూ ఓ వ్యక్తి నిరసనకు దిగాడు.ఫిబ్రవరి 12 తారీఖు బజాజ్ ఫైనాన్స్ లో ఫోన్ తీసుకోవడానికి యాదయ్య అనే వ్యక్తి అల్కాపురి సిగ్నల్ దగ్గర బజాజ్ ఎలక్ట్రానిక్ షో రూమ్ వెళ్లాడు.
అక్కడ ఫోన్ కొనే నిమిత్తం ఈ ఫోన్ నాకొద్దు నాకు ఒప్పో ఫోనే కావాలి అన్న బజాజ్ షోరూం లో ఎగ్జిక్యూటివ్, ఈ ఫోనే తీసుకో రెడ్మి ఫోను ఇది బాగుంటుంది అని. రెడ్మి ఫోన్ ని కస్టమర్కి బలవంతంగా అంటగట్టిన వైనం చోటుచేసుకుంది, అట్టి వ్యక్తి ఫోన్ తీసుకొని ఇంటికి వెళ్లి ఫోన్ ఆన్ చేసుకొని వాడుతుండగా ఒక ఫోన్ మాట్లాడిన ఒక వీడియో చూసిన ఫోన్ పలుమార్లు ఫోన్ వేడెక్కుతూ స్విచ్ ఆఫ్ అవడంతో, వారం రోజుల పాటు చూసి విసుగు చెందిన కస్టమర్ యాదయ్య. బజాజ్ షోరూం కి వెళ్లి నిలదీయగా అక్కడున్న ఎంప్లాయ్ పనామ దగ్గరున్న రెడ్మి షోరూం కి ఫిబ్రవరి 23 తారీకు పంపించగా బిల్లుతో అక్కడికి వెళ్లిన కస్టమర్ యాదయ్య ఫోన్ చూపించగా ఇక్కడున్న సర్వీసింగ్ సెంటర్ వాళ్లు సుమారు మూడు గంటలపాటు, కూర్చోబెట్టి ఫోన్ అయిపోయింది బాగు చేసాము అని ఇవ్వగా మళ్లీ ఫోన్ స్విచ్ ఆఫ్ అవడం అదే తంతు మొదలైంది, ఫిబ్రవరి 24 తారీఖున రిపేర్ చేసినా కూడా ఈ ఫోను సరిగ్గా పనిచేయడం లేదు నాకు ఫోన్ వద్దు. రీప్లేస్మెంట్ చేయండి అని కస్టమర్ యాదయ్య అతని భార్య అయినా సరిత అల్కాపురి బజాజ్ షోరూం అక్కడున్న ఎంప్లాయ్ ని మేం పని చేసుకుని బతికేటోళ్లం సారు, నాకు నాలుగురూ ఆడపిల్లలు రోజు మేం ఫోన్ల షోరూంలో చుట్టూ తిరగాలంటే నేను సెక్యూరిటీ జాబ్ చేస్తా నా ఆ జాబ్ పోతది.అని ప్రాధేయపడుతూ అడగ మళ్లీ ఆక్కడికి వెళ్ళు ఫోన్ రీప్లేస్ చేయడం ఉండదు అవతలికి పో ,ఎక్కువ మాట్లాడకు ఇక్కడ కస్టమర్లకు ఇబ్బందిగా ఉంది అని మేనేజరు బెదిరింపులకు పాలు పడ్డారు అని యాదయ్య మీడియా




ముందు వెల్లడించారు 100 కి డయల్ చేయగా నాగోల్ లో పోలీస్ సిబ్బంది ఇక్కడ వచ్చి కంప్లైంట్ ఇవ్వండి అని ఫోన్లో మాట్లాడగా, అక్కడి వెళ్లి కంప్లైంట్ ఇచ్చిన బజాజ్ ఫోను బాధితుడు యాదయ్య పోలీసులు కంప్లైంట్ ఇవ్వగా అట్టి కంప్లైంటు నాగోల్ పోలీసులు తీసుకొని,దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.




# ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తాం..

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది కొలన్ హన్మంత్ రెడ్డి**



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ 60 గజాల కాలనీలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉండడంతో గత నెల కాలనీ వాసులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు.ఈ విషయంపై హన్మంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులు ఏ.ఈ మరియు డి.ఈ తో మాట్లాడి కాలనీ ఫేజ్1లో రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ , ఫేజ్2లో ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారు.ఈ సందర్భంగా బౌరంపేట్ కాలనీ వాసులు మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది. ప్రజల అవసరాలు మా ప్రాధాన్యం. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తాం అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కె. యాదయ్య, నారాయణ,ఎన్. రమణ,శ్రీనివాస్, రాఘవేంద్ర,కె. మల్లేష్,డి. నాగేశ్వర్ రావు, ఉపేందర్ రెడ్డి, కిషోర్,కృష్ణ, ప్రసాద్ నాయక్, సాంబశివ రావు, ఎం.శ్రీను,ఎండీ. రషీద్, కె.జీవన్ రెడ్డి,డి.లక్ష్మణ్, దుర్గ ప్రసాద్, రేణుక, సిసిందెర్ రెడ్డి,నాగశేషు, దుర్గరావు, తిరుపతి రెడ్డి, కృష్ణ,హనుమాన్, సత్యనారాయణ, మహేష్,డిలేశ్వర్ రావు, రమణ నాయక్,ఎం. ప్రమిల,భారతి, రాణి,భాగ్యలక్ష్మి, ఎస్తరమ్మ,పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## కూన శ్రీశైలం గౌడ్ కు పలు ఆహ్వానాలను వివిధ సమస్యలపై వినతి పత్రాలను అందజేసిన నియోజకవర్గం ప్రజలు

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లోని నివాసంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, ప్రజలు పలు ఆహ్వానాలను అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించారు. అనంతరం వారు శాలువాతో సన్మానించారు.అదేవిధంగా వివిధ సమస్యలను తెలపడానికి వచ్చిన వివిధ కాలనీ వాసులు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

### -నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**ప్రజావినికిడి,కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 280 డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు రామోజు లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నది చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించక వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ.2,00,000/-ల సీఎం సహాయనిధి ఎల్వోసీ ని మంజూరి చేయించారు.రూ 2,00,000/- (రెండు లక్షల రూపాయలు ) సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి- మంజూరి పత్రాలను అనంత్ చారి కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, ఎల్లయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర సర్పంచ్ లది కీలకపాత్ర..





### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**గ్రామపంచాయతీలను అభివృద్ధి దిశగా, గ్రామస్థాయి పరిపాలనను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి 2 వ రోజు ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి,పారదర్శక పాలన, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు వంటి అంశాలపై సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.గ్రామ పంచాయతీలు ప్రజలకు అత్యంత సమీప పరిపాలనా వ్యవస్థగా పనిచేస్తాయని, గ్రామ స్థాయిలో తీసుకునే నిర్ణయాలు ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తాయని తెలిపారు.ప్రతి సర్పంచ్ గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కోరారు.జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో శ్రీయుత..సురేష్ మోహన్ జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షణలో నిర్వహించబడుతున్న ఈ శిక్షణలో గ్రామ పంచాయతీ చట్టాలు,నిధుల వినియోగం,ఆడిట్ విధానాలు,గ్రామ అభివృద్ధి ప్రణాళికలు, శుభ్రత అదేవిదంగా పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో సర్పంచులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి,తాగునీరు, రహదారులు,పారిశుధ్యం,విద్య మరియు ఆరోగ్య రంగాల్లో మెరుగుదల సాధించేందుకు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 10 మంది టి ఓ టి లు, అధికారులు, అలాగే కొత్తూర్, నందిగామ,ఫరూక్నగర్,కొందుర్గ్, జిల్లేడు చౌదరిగుడా కేశంపేట సర్పంచులు (154) మంది పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది..

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి -టిడబ్ల్యూజేఎఫ్ డైరీని ఆవిష్కరించిన కరీంనగర్‌కలెక్టర్..

**ప్రజావినికిడి, (కరీంనగర్):**




సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) 2026 డైరీ ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదిగా ఉన్న జర్నలిస్టుల పాత్ర గొప్పదని అన్నారు. జర్నలిస్టుల డైరీని తన చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరు భాద్యతగా ఉండాలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ లకు టిడబ్ల్యూజేఎఫ్ డైరీ ని ఫెడరేషన్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టిడబ్ల్యూజెఎఫ్ ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పిఎస్ రవీంద్ర, జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు,రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు,జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మార్పుతో
# నెయ్యికల్తీకి కుట్ర

- గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత తీసుకోకపోవడం దుర్మార్గం: కల్తీ నెయ్యిపై సీఎం చంద్రబాబు
- టీటీడీ నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందన్న సీఎం చంద్రబాబు
- పక్కా ప్రణాళికతో నిబంధనలు మార్చి అనర్హులైన సంస్థలకు టెండర్లు
- జంతువుల కొవ్వు, రసాయనాలతో కల్తీ నెయ్యి తయారు చేశారని ఆరోపణ
- సిట్ నివేదికలోని అంశాలను, ఆధారాలను అసెంబ్లీలో బయటపెట్టిన ముఖ్యమంత్రి
- టీటీడీ చైర్మన్ పీఏ ఖాతాలో రూ.4.69 కోట్ల లంచం డబ్బు దొరికిందన్న చంద్రబాబు





అమరావతి,**ఫిబ్రవరి 24 పజావినికిడి**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందని, ఇది దేవుడికే అపచారం చేసిన మహా పాపమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. మంగళవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలో సంచలన విషయాలు ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు. పక్కా ప్రణాళికతో, వ్యవస్థీకృతంగా ఈ స్కామ్‌కు పాల్పడ్డారని, శ్రీవారి నైవేద్యానికి వాడే నెయ్యిని ప్రమాదకరమైన రసాయనాలు, జంతువుల కొవ్వుతో కల్తీ చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేవుడి విషయంలో జరిగిన ఈ మహా పాపంపై గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత తీసుకోకుండా, బుకాయించడం దుర్మార్గమని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ కుంభకోణానికి బీజం టెండర్ నిబంధనల మార్పుతోనే పడిందని చంద్రబాబు వివరించారు. తమకు అనుకూలమైన, అనర్హత ఉన్న సంస్థలకు కాంట్రాక్ట్ కట్టబెట్టేందుకు గత ప్రభుత్వం నిబంధనలను పూర్తిగా నీరుగార్చిందని ఆరోపించారు.

రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలనే నిబంధనను పూర్తిగా తొలగించారు. నెయ్యి తయారీలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించారు. డైరీల వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్ వంటి కీలక ప్రక్రియలకు పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ఈ మార్పులతో అర్హత లేని 'బోలే బాబా', 'వైష్ణవి డైరీ' వంటి షెల్ కంపెనీలకు నెయ్యి సరఫరా చేసే అవకాశం కల్పించారని సీఎం పేర్కొన్నారు.

### జంతువుల కొవ్వు, డిటర్జెంట్లతో కల్తీ

సరఫరా చేసిన నెయ్యి అసలు నెయ్యే కాదని, అది రసాయనాల మిశ్రమమని సిట్ నివేదికలోని అంశాలను చంద్రబాబు ఉటంకించారు. నెయ్యి తయారీకి రిఫైన్డ్ పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను బేస్‌గా వాడారని తెలిపారు. రంగు కోసం 'బీటా కెరాటిన్', వాసన కోసం 'ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్', నురుగు కోసం డిటర్జెంట్లలో వాడే 'లబ్సా యాసిడ్' వంటి ప్రమాదకర రసాయనాలు వాడినట్లు వెల్లడించారు.

అంతేకాకుండా, 2024 జూలైలో వచ్చిన ఎన్డీబీ నివేదిక ప్రకారం నెయ్యిలో జంతువుల కొవ్వు (బీఫ్ టాలో) అవశేషాలు ఉన్నట్లు తేలిందని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు.

### అధికారుల లంచాలు, నివేదికల తొక్కివేత

ఈ మొత్తం వ్యవహారంలో భారీగా లంచాలు చేతులు మారాయని చంద్రబాబు ఆరోపించారు. అప్పటి టీటీడీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న బ్యాంకు ఖాతాలో రూ.4.69 కోట్ల లంచం డబ్బును సిట్ గుర్తించిందని తెలిపారు. కిలో నెయ్యికి రూ.25 చొప్పున చిన్నపన్న కమీషన్ డిమాండ్ చేశారని ఆరోపించారు.

ప్లాంట్ తనిఖీలకు వెళ్లిన అధికారులకు ఖరీదైన ఫోన్లు, బంగారం, వెండి నాణేలు లంచంగా ఇచ్చి అనుకూల నివేదికలు తెచ్చుకున్నారని అన్నారు. 2022లోనే సీఎఫ్టీఆర్ఐ ఇచ్చిన నివేదికలో నెయ్యి కల్తీ అని (బీటా సిటోస్ట్రాల్ పాజిటివ్) స్పష్టంగా ఉన్నా, అప్పటి టీటీడీ బోర్డు ఆ నివేదికను తొక్కిపెట్టిందని చంద్రబాబు ఆరోపించారు. బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినప్పటికీ 'బోలే బాబా' సంస్థ 'వైష్ణవి', 'మాల్గంగ' వంటి షెల్ కంపెనీల ద్వారా కల్తీ నెయ్యి సరఫరాను కొనసాగించిందని వివరించారు.

సిట్ దర్యాప్తులో భాగంగా నకిలీ ల్యాబ్ రిపోర్టులు, ఫేక్ ఇన్వాయిస్‌లు, లంచాల వివరాలున్న డైరీలు, రసాయనాల డ్రమ్ములు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ కేసులో నేరపూరిత కుట్ర (120బి), ఆహార కల్తీ (272, 273), మోసం (420), మత మనోభావాలను దెబ్బతీయడం (295ఏ), అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు చంద్రబాబు సభకు వివరించారు.

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

### ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా

### తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'

### 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,**ఫిబ్రవరి 24పజావినికిడి**:తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ – ప్యూర్ – రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

### బస్ టిక్కెట్ పొందే సౌకర్యం

### ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,**ఫిబ్రవరి 24పజావినికిడి**: టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ , తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖ్ఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది.మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది.అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

ఈ కార్యక్రమంలో టీజీఎస్ ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్ , వెంకన్న, ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్

# ప్రజల పాలిట పాలకూట విషం

అమరావతి,**ఫిబ్రవరి 24 పజావినికిడి**
కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటేనే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి-పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు



పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడంతో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకోకుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.

## పశు వైద్యశాల ఆధునీకరణకు చర్యలు

**అవసరమైన ఉపకరణాల సరఫరా -అసెంబ్లీలో మంత్రి అచ్చన్నాయుడు**

అమరావతి, **ఫిబ్రవరి 24 పజావినికిడి**



పశు వైద్యశాలల్లో సౌకర్యాలు, ఉపకరణాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఉచితంగా మందుల సరఫరా చేస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాలు సందర్భంగా రాష్ట్రంలోని పశు వైద్యశాలల్లో సౌకర్యాల కొరత, వైద్యుల నియామకాలపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుసమాధానం ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమైన శాఖలకు తాళాలు వేశారని.. అన్ని శాఖల్లో నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. ఇబ్బందులను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి వివరించారు. వెటర్నరీ ఆసుపత్రుల భవనాలు చాలా వరకు శిథిలావస్థకు చేరాయని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో నాబార్డ్ నిధులతో 326 భవనాలు మంజూరు చేశామని.. వాటిలో కొన్ని భవనాల నిర్మాణాలను అప్పట్లో పూర్తి చేశామని గుర్తుచేశారు. అయితే.. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక కొత్త భవనాల నిర్మాణం నిలిపేసిందన్నారు. ఈ ఏడాది బ్జడెట్‌లో భవనాల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే వైద్యులు, సిబ్బంది నియామకాలు చేపడతామని మంత్రి అచ్చెన్నాయుడు సభలో ప్రకటించారు.

## పోలవరం ప్రాంతంలో మరోమారు పులికలకలం

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన అటవీ అధికారులు**

రాజమండ్రి, **ఫిబ్రవరి 24 పజావినికిడి**
పోలవరం జిల్లాలో మరోసారి పులి సంచారం కలకలం రేపుతోంది. రంపచోడవరం మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇదే పులి సంచరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఈ పులిని అటవీ అధికారులు ఎంతో చాకచక్యంగా బంధించి విశాఖపట్నం జూకు తరలించారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత, ప్రత్యేక కమిటీ నిర్ణయం మేరకు పాపికొండలు అభయారణ్యంలో వదిలిపెట్టి.. ఆ వీడియోలను మీడియాకు విడుదల చేశారు. అయితే, ఇదే పులి గత రెండు రోజులుగా మారేడుమిల్లి మండలం అటవీ ప్రాంతంలో కనిపించింది. కాకవాడ, దారగూడెం, నూరుపూడి, సీమగండి, రామన్నవలస, తుర్రూరు, దేవరపల్లి, సున్నంపాడు గ్రామాల సరిహద్దుల్లో సంచరించినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడవరం మండలంలోని గెద్దాడ, చిలకమామిడి, బూసిగూడెం అటవీ ప్రాంతాల్లో తిరుగుతున్నట్టు అటవీ శాఖ అధికారులు తెలిపారు. పులి సంచారంతో అటవీశాఖ నిఘా పెంచింది. పులి కదలికలపై నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయంలో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని అటవీ అధికారులు హెచ్చరించారు.

## పర్యాటకంగా విశాఖలో పలు అభివృద్ధి పనులు

**రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఒప్పందాలు**

**అసెంబ్లీలో మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి**

అమరావతి,**ఫిబ్రవరి 24పజావినికిడి**



ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖ నగరం కీర్తి కిరీటంగా నిలుస్తుందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల అభివృద్ధికి రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఎంవోయూ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ÷ఖ-ప్లేన్, క్రూజ్ సర్క్యూట్, హెలీ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి దుర్గేశ్ చెప్పారు. విశాఖను అడ్వెంచర్ , యాంకర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం దేవస్థానానికి రూ.54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ.28.87 కోట్లు మంజూరు చేసి పనులు వేగవంతం చేశామని వివరించారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, గోస్తనీ బ్యాక్ వాటర్స్‌లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో మరింత ఊతం వచ్చిందని మంత్రి అన్నారు. క్యారవాన్ పాలసీలో భాగంగా అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్కుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. విశాఖలో 'హాప్-ఆన్, హాప్-ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు' సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ విధానంతో 490 హోమ్ స్టేలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. 'సీఆర్‌జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయన్నారు. 2019-24 కాలంలో కుదేలైన పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందని ఆయన వివరించారు. నూతన పర్యాటక పాలసీ 2024-29తో విస్తృతంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు.

## గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసుల

**నేపాల్‌లో ప్రవాసంలో ఉన్నట్లుగా గుర్తింపు**

అమరావతి,**ఫిబ్రవరి 24 పజావినికిడి**
కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే. మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా



రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు. ఇటీవల ఆసీఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే. 2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశిరచుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు అరెస్టయ్యారు. భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు సైతం మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు పోలీసులకు చిక్కితే.. మావోయిస్టు పార్టీ చరిత్రగా మిగిలిపోయే అవకాశం ఉందనే ఒక చర్చ సాగుతోంది.

## నన్ను చంపడానికి అందరూ కాచుక్కూచున్నారు

**ఎంతకాలం ఉంటానో తెలియదు..**

**అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య**

వాషింగ్టన్,**ఫిబ్రవరి 24పజావినికిడి**
నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?' అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే



ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది. తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు. 2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

## ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు - యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు చిబ్ అరెస్ట్

న్యూఢిల్లీ **ఫిబ్రవరి 24 పజావినికిడి**
ఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన 'షర్ట్‌లెస్' నిరసనకు సంబంధించి.. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిరసన గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లో జరిగిన సంగతి తెలిసిందే. ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు షర్టులు విప్పేసి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా సందేశాలు రాసిన టీ-షర్టులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు గుప్పించారు. సెక్యూరిటీ సిబ్బంది.. వారిని వెంటనే బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత ఏడుగురు



కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.మంగళవారం ఢిల్లీ పోలీసులు ఉదయ్ భానును అరెస్టు చేశారు. ఆయన్ను తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో 15 గంటలకు పైగా విచారించిన తర్వాత అరెస్ట్ చేశారని సమాచారం. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్ట్‌ల సంఖ్య ఎనిమిదికి చేరింది. పోలీసులు ఆయనపై.. కుట్రలో పాత్ర ఉందని, విచారణకు సహకరించలేదని, తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. త్వరలోనే కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. భూపేశ్ బాఘేల్ వంటి సీనియర్ నేతలు ఈ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. 'ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నలు వేయడం, నిరసన తెలపడం నేరం కాదు,అది ప్రజాస్వామ్య ఆయుధం' అని బాఘేల్ అన్నారు. ఈ అరెస్ట్‌లను అరాచక, అన్యాయ చర్యలుగా పేర్కొన్నారు. నిరసన శాంతియుతం గా జరిగిందని, యువత బాధలను బయటపెట్టడమే ఉద్దేశ్యమని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తున్నాయి. బీజేపీ నేత ప్రదీప్ భండారి ఈ నిరసనను 'నేక్డ్ యాంటీ-ఇండియా ప్రొటెస్ట్' అని మండిపడ్డారు.

# లక్నో సూపర్ జెయింట్స్




## - కొత్త లోగో..జెర్సీ విడుదల

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24:**ఐపీఎల్‌లో ప్రతిసారి గట్టి పోటీనిచ్చే లక్నో సూపర్ జెయింట్స్ వచ్చే సీజన్‌కు పక్కాగా సిద్ధమవుతోంది. ఇప్పటికే కోచింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకున్న లక్నో.. ఇకపై కొత్త లోగోతో మైదానంలోకి దిగనుంది. లావెండర్ రంగులో లక్నో పట్టణం చరిత్రను ప్రతిబింబించేలా గరుగ్మంతుడు, కిరీటం, ఏనుగు బొమ్మతో రూపొందించిన లోగో ప్రత్యేక ఆకర్షణగా మారింది. లక్నో ఫ్రాంచైజీ కొత్త లోగో ఉత్తరప్రదేశ్.. లక్నో పట్టణ విశిష్టతను, స్ఫూర్తిగాథను చాటేలా సరికొత్తగా.. అభిమానులకు అమితంగా నచ్చేలా రూపొందించారు. తాజా లోగోలో శక్తివంతమైన గరుడు, కిరీటం, ఏనుగు బొమ్మలు ఉన్నాయి. గరుడ (గరుత్మంతుడు) చిహ్నం ధైర్యానికి ప్రతీక. సవాళ్లను స్వీకరించడం.. వెనక్కి తిరిగి చూడకపోవడం, ఉన్నత శిఖరాలకు చేరడాన్ని సూచిస్తుంది. లక్నో జట్టు అనుసరించే భయమన్నది ఎరుగని క్రికెట్‌ను, సమిష్టిగా ఆడితే అసాధ్యమైన లక్ష్యమంటూ ఉండదని చాటుతుంది. కిరీటం విషయానికొస్తే దర్పం, బాధ్యతకు ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి లక్షలాదిమంది ఆశల్ని లక్నో జట్టు మోస్తుంది. లక్నో జెర్సీ ధరించడం ఎంతో గర్వకారణం. ప్రతిరోజు ఈ గౌరవాన్ని పొందాలని కిరీటం సూచిస్తుంది. కొత్త లోగుకు ఏనుగు బొమ్మ గుండెతో సమానం. బలం, తెలివి, ఓపిక, ఐక్యత.. ఈ లక్షణాలకు ప్రతిరూపమే ఏనుగు. ఫలితంతో సంబంధం లేకుండా సీజన్ సీజన్‌కు అభిమానుల నుంచి లభిస్తున్న నిరంతర మద్దతు, వారు చూపించే కృతజ్ఞతా భావానికి బొమ్మ ప్రతీక. క్లుప్తంగా చెప్పాలంటే లక్నో వీధులకు సబంధించిన లోగో ఇది. ఇంట్లో ఉండి క్రికెట్ మ్యాచ్‌లు చూసే కుటుంబాలు, ఏదో ఒకరోజు లక్నో జెర్సీ వేసుకోవాలని ఆశపడే యువతకు ఇది ప్రతిబింబం. కొత్త లోగో.. ఈ ప్రాంత చరిత్ర, గౌరవం, ఐకత్య సందేశాన్ని చాటుతుంది. ర్‌పీఎస్‌జీ గ్రూప్ ఛైర్మన్, లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా తమ కొత్త లోగోపై ఏమన్నారంటే.. 'ఈ కొత్త లోగో మా ఫ్రాంచైజీ భావోద్వేగానికి సంబంధించినది. మొదటి రోజు నుంచి ఉత్తరప్రదేశ్, లక్నో ప్రజలు లక్నో సూపర్ జెయింట్స్‌కు తమ హృదయాల్లో స్థానమిచ్చారు. అభిమానుల నమ్మకం, ప్రేమకు కృతజ్ఞతగా ఈ సింబల్‌ను రూపొందించాం. ఉన్నత స్థానానికి చేరాలనే మా కలకు గరుడ ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి గర్వపడే ప్రదర్శన చేయాలని కిరీటం సూచిస్తుంది. లక్నో ప్రాంత వైవిధ్యం, ధ్రుఢత్వానికి ఏనుగు సంకేతం. ఈ లోగోను మార్పుకోసమే తీసుకురాలేదు. ఇదొక ప్రామిస్. లక్నో సిటీని, ఇక్కడి మూలాలను మేము ఎంతగా గౌరవిస్తామో ఈ లోగో చెప్పకనే చెబుతుంది. ప్రతి పరుగు, వికెట్, మైదానంలోని ప్రతి క్షణం.. అభిమానుల ఎమోషన్స్‌ను చూపిస్తాయి. ఈ కొత్త లోగో ఇకపై లక్నో జట్టు జెర్సీపై, కిట్లపై, డిజిటల్ ఎ÷-లాట్‌ఫామ్స్‌లోనూ కనిపించనుంది. మా ఫ్రాంచైజీ అధికారిక ప్రచార సంస్థలు.. కొత్త లోగోతో కొనసాగుతాయి' అని సంజీవ్ వెల్లడించారు.




# సూపర్ 8 తొలిపోరులో శ్రీలంక చిత్తు

## ఇప్పుడు పాక్‌ను అదే తరహాలో ఓడించిన ఇంగ్లాడ్

## హ్యారీ బ్రూక్ అద్వితీయ సెంచరీతో గెలుపు

**కొలంబో,ఫిబ్రవరి24:** సూపర్ 8 తొలిపోరులో శ్రీలంకను చిత్తు చేసిన ఇంగ్లండ్ రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్ పని పట్టింది. పల్లెకెలె స్టేడియంలో హ్యారీ బ్రూక్(100) చిరస్మరణీయ శతకంతో పాక్ బౌలర్లపై విరుచుకపడ్డాడు. ఛేదనలో 54కే నాలుగు వికెట్లు పడినా వెరవని బ్రూక్.. అటాకింగ్ గేమ్‌తో.. కీలక భాగస్వామ్యాలతో లక్ష్యాన్ని కరిగించాడు. విజయానికి పది పరుగుల దూరంలో అతడు ఔటైనా విల్ జాక్స్(28) లాంఛనం పూర్తి చేశాడు. గ్రూప్ బీ నాకౌట్ దశలో రెండు వరుస విజయాలతో ఇంగ్లండ్ సెమీస్‌కు దూసుకెళ్లగా.. పాక్ ఆశలు ఆవిరయ్యాయి. మాజీ ఛాంపియన్ ఇంగ్లండ్ నాకౌట్ దశలో చెలరేగి ఆడుతోంది. ఆతిథ్య శ్రీలంకను 51 పరుగులు తేడాతో ఓడించిన.. హ్యారీ బ్రూక్ సేన పాకిస్థాన్‌పైనా ప్రతాపం చూపింది. 165 పరుగుల ఛేదనలో 54కే నాలుగు వికెట్లు పడినా.. బ్రూక్ క్రీజునంటుకొని చిరస్మరణీయ శతకంతో మ్యాచ్‌ను ఇంగ్లండ్ వైపు తిప్పాడు. సామ్ కరన్(16), విల్ జాక్స్(28)తో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి.. మ్యాచ్‌ను పాక్ నుంచి లాగేసుకున్నాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ ఫిల్ సాల్ట్(0)ను అఫ్రిది గో÷-డలెన్ డక్‌గా ఔట్ చేసి షాకిచ్చాడు. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న జోస్ బట్లర్(2)ను, జాకబ్ బెథెల్(8)ను ఔట్ చేసిన అఫ్రిది టాపార్డర్‌ను కూల్చి ఇంగ్లండ్‌ను ఒత్తిడిలో పడేశాడు. 35కే మూడు వికెట్లు పడిన వేళ.. హ్యారీ బ్రూక్ (100) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో పాక్ బౌలర్లపై పైచేయి సాధించాడు. బ్యాంటన్ విఫలమైనా.. దూకుడుగా ఆడిన అతడు 28 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. సామ్ కరన్(16) జతగా కీలక భాగస్వామ్యం నెలకొప్పాడు. ఐదో వికెట్‌కు 28 బంతుల్లో 45 పరుగులు జోడించిన ద్వయాన్ని తారీక్ విడదీశాడు.




# అమ్మాయిల పొట్టిపోరు షెడ్యూల్ విడుదల.. గ్రూప్-1లోనే దాయాదులు

దుబాయ్: ప్రస్తుతం భారత్, శ్రీలంకలో జరుగుతున్న పురుషుల ఐసీసీ టీ20 ప్రపంచకప్ ముగిసిన కొద్దినెలలకే అమ్మాయిల పొట్టి పోరు అభిమానులను అలరించేందుకు సిద్ధమైంది. ఇంగ్లండ్ ఆతిథ్యమివ్వనున్న ఈ టోర్నీని జూన్ 12 నుంచి జులై 05 దాకా నిర్వహించనుండగా ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. పదో ఎడిషన్‌గా జరుగబోయే ఈ మెగా టోర్నీలో మునుపెన్నడూ లేని విధంగా ఈసారి 12 జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించగా భారత్.. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, దాయాది పాకిస్థాన్‌తో కలిసి గ్రూప్-1లో ఉంది. గ్రూప్-2లో వెస్టిండీస్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్ ఉన్నాయి. జూన్ 12 నుంచి 28 దాకా లీగ్ మ్యాచ్‌లు జరుగనుండగా జూన్ 30, జులై 2న 'ది ఓవల్'లో సెమీస్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. జులై 5న ప్రతిష్టాత్మక లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ ఫైనల్‌కు ఆతిథ్యమివ్వనుంది. జూన్ 14న భారత జట్టు.. పాకిస్థాన్‌తో ఆడబోయే మ్యాచ్‌తో టోర్నీని ఆరంభించనున్నది.




# తుది జట్టులోకి అక్షర్!.. కుటుంబ కారణాలతో ఇంటికి రింకూ

**చెన్నై:** టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నది. దక్షిణాఫ్రికా చేతిలో భారీ ఓటమి తర్వాత సెమీఫైనల్ బెర్తు అవకాశాలను కఠినంగా మారడంతో మిగిలిన రెండు మ్యాచ్‌లు టీమ్‌ఇండియాకు కీలకంగా మారాయి. జింబాబ్వేతో పోరు కోసం మంగళవారం భారత క్రికెటర్లు నెట్స్‌లో చెమటోడ్చారు.సఫారీలతో పోరులో తుది జట్టు కూర్పుపై తీవ్ర విమర్శలు రావడంతో మేనేజ్‌మెంట్ దిద్దుబాటు చర్యలకు దిగింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో వైస్ కెప్టెన్ అక్షర్‌పటేల్ దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తున్నది. నెట్ సెషన్‌లో చాలాసేపు బౌలింగ్ చేయడం దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నది.మరోవైపు కుటుంబ కారణాల రీత్యా రింకూసింగ్ ఉన్నఫళంగా ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. తన తండ్రి కాన్‌చంద్‌సింగ్ ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో దవాఖానలో చేర్పించినట్లు జట్టు వర్గాలు పేర్కొన్నాయి. దీంతో జింబాబ్వే పోరుకు రింకూ అందుబాటులో ఉండేది అనుమానంగా మారింది. రింకూ స్థానంలో శాంసన్‌ను తీసుకుంటారా లేక కుల్దీప్‌యాదవ్‌కు బెర్తు దక్కుతుందా అన్నది తేలాల్సి ఉంది.

## • ఇన్‌ఫ్లూయర్స్‌పై విమర్శల దాడి

# డేవిడ్ మిల్లర్‌తో రీల్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24:**సూపర్ 8 తొలి మ్యాచ్‌లో భారత జట్టు దారుణ ఓటమిని అభిమానులను జీర్ణించుకోలేకపోతున్నారు. సెమీస్ అవకాశాల్ని సంక్లిష్టం చేసిన పరాజయంపై మండిపడుతున్న ఫ్యాన్స్.. ఓ ఇన్‌ఫ్లూయెన్సర్‌ను బెదిరింపులకు గురి చేశారు. ఇంతకూ ఆమెను ఎందుకు టార్గెట్ చేశారో తెలుసా.. అహ్మదాబాద్‌లో టీమిండియా ఓటమిలో కీలకమైన డేవిడ్ మిల్లర్ తో రీల్ చేసింది తను. ఇంకేముంది.. కొందరు అమెను ట్రోల్ చేస్తూ.. బెదిరింపులకు దిగారు. అత్యాచారం చేస్తామని, బొండంలా ఉన్నావని.. ఇలా బాడీషేమింగ్‌తో బాధ పెట్టారు. ఇవన్నీ భరించలేక తను ఈ రీల్‌ను తొలగించింది. అహ్మదాబాద్‌లో ఫిబ్రవరి 21న భారత్, దక్షిణాఫ్రికా తలపడగా.. ఆల్‌రౌండ్ షోతో సఫారీ టీమ్ 76 పరుగుల తేడాతో గెలుపొందింది. సమిష్టి వైఫల్యంతో ఓడిన టీమిండియా అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. అసలే ఓటమిని తట్టుకోలేని ఫ్యాన్స్‌కు ప్రొటీస్ హిట్టర్ డేవిడ్ మిల్లర్‌తో ఇన్‌ఫ్లూయెన్సర్, ఆర్జే ప్రిన్సీ పారీక్ (ఖీఏ ఖసతినిఞా ఖజీసతీఠ) చేసిన రీల్ కనిపించింది. క్యాచ్ అనంతరం మిల్లర్‌తో మైదానంలో చేసిన రీల్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ప్రిన్సీ.. 'మిల్లర్ అద్భుతమైన బ్యాటర్ కదా.. మిల్లర్ మనమిద్దరం స్నేహితులం అనుకుంటున్నా' అని క్యాప్షన్ పెట్టింది. ఆ రీల్ చూసిన కొందరు ఆమెను ట్రోల్ చేశారు. బొద్దుగా ఉన్న ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ కామెంట్లు పెట్టారు. అత్యాచారం చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు మరికొందరు నెటిజన్లు. తనను లక్ష్యంగా చేసుకొని వస్తున్న ట్రోల్స్‌ను తట్టుకోలేక ఫేస్‌బుక్ నుంచి మిల్లర్ రీల్‌ను తొలగించింది. ఈ విషయాన్ని మంగళవారం ఇన్‌స్టా వేదికగా ఆమె వెల్లడించింది. గతంలో భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాతోనూ ప్రిన్సీ రీల్ చేసి వైరలైంది. 'డేవిడ్ మిల్లర్‌తో తీసిన రీల్ వీడియోను ఫేస్‌బుక్ నుంచి తొలగించాను.




# తప్పు జరిగింది.. ఇప్పటికీ పశ్చాత్తాప పడుతానన్న బక్నర్



న్యూఢిల్లీ: భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ వివాదాస్పద ఔట్‌పై వెస్టిండీస్ వెటరన్ అంపైర్ స్టీవ్ బక్నర్ ఇన్నాళ్లకు స్పందించాడు. సరిగ్గా 22 ఏండ్ల క్రితం 2003-04లో గబ్బా వేదికగా ఆస్ట్రేలియాతో సిరీస్ సందర్భంగా గిలెస్పీ బౌలింగ్‌లో సచిన్‌ను బక్నర్ ఎల్బీడబ్ల్యూగా ప్రకటించాడు. అప్పట్లోనే తీవ్ర వివాదానికి కారణమైన ఔట్‌పై బక్నర్ తాజాగా తన వివరణ ఇచ్చాడు.వెస్టిండీస్ క్రికెట్ అంపైర్స్ అసోసియేషన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బక్నర్ మాట్లాడుతూ 'ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో సచిన్ ఎల్బీడబ్ల్యూ ఔట్ విషయంలో తప్పు జరిగింది. అది జరిగి ఇన్నేండ్లు అవుతున్నా.. ఇప్పటికీ దాన్ని గురించి మాట్లాడుకుంటున్నారు.అతని ఔట్ ఇవ్వడం అలా జరిగిపోయింది. జీవితంలో తప్పులు జరుగుతుంటాయి. తప్పును నేను ఒప్పుకుంటున్నాను, జీవితం అనేది సాగుతూనే ఉంటుంది.

# జమ్మూ శుభమ్ ఆరంభం.. పందిర్ అజేయ శతకం

**హుబ్లీ:** రంజీ ట్రోఫీలో తొలిసారి ఫైనల్ ఆడుతున్న జమ్మూకశ్మీర్.. కర్ణాటకతో హుబ్లీలో మొదలైన టైటిల్ పోరులో తొలిరోజే శుభారంభం చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆ జట్టు.. శుభమ్ పందిర్ (221 బంతుల్లో 117 నాటౌట్, 12 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ శతకానికి తోడు యావర్ హసన్ (88), అబ్దుల్ సమద్ (67 బంతుల్లో 52 నాటౌట్, 5 ఫోర్లు, 1సిక్స్) రాణించడంతో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 284 రన్స్ చేసింది. 18 పరుగులకే తొలి వికెట్ కోల్పోయిన ఆ జట్టును హసన్, శుభమ్ ఆదుకున్నారు. ఈ ద్వయం రెండో వికెట్‌కు 139 రన్స్ జోడించింది. శతకం దిశగా సాగుతున్న హసన్‌ను ప్రసిద్ధ్ ఔట్ చేయగా కెప్టెన్ పరాస్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. సమద్‌తో కలిసి మూడో వికెట్‌కు శుభమ్ 105 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆ జట్టు భారీ స్కోరుకు బాటలు వేశాడు.





# వారణాసి కోసం జార్జియాకు మహేశ్ బాబు

సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫాంటసీ మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతోంది. కథను కె.వి. విజయేంద్ర ప్రసాద్, ఎస్.ఎస్. కాంచి అందిస్తుండగా, మాటలను దేవ కట్టా రచిస్తున్నారు. సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్నారు. సినిమాలో మహేశ్ బాబు ద్విపాత్రాభినయం చేయనున్నారని సమాచారం. 'రుద్ర'గా శక్తివంతమైన యోధుడిగా, అలాగే పౌరాణిక ఎపిసోడ్‌లో 'రాముడు'గా దర్శనమివ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకినీ' పాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల పరిచయంతోనే సినిమాపై అంచనాలు గరిష్ట స్థాయికి చేరాయి. హైదరాబాద్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసిన యూనిట్, తదుపరి షెడ్యూల్ కోసం జార్జియాకు వెళుతున్నారు . ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఆఫ్రికన్ ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే అడ్వెంచర్ ఎపిసోడ్‌లను విదేశీ లొకేషన్లలో తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. అయితే జార్జియాకి వెళుతున్న మహేష్ బాబుకి భార్య నమ్రత, కూతురు సితార సెండాఫ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఇదిలా ఉంటే గ్రాండ్ యాక్షన్ బ్లాక్స్, భారీ సెట్స్ ఈ షెడ్యూల్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ చిత్రీకరణ ఇప్పటికే పూర్తయిందని రాజమౌళి వెల్లడించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇది పూర్తిస్థాయి సైన్స్ ఫిక్షన్ సినిమా కాదని, ఫాంటసీ మైథలాజికల్ జానర్‌కే చెందినదని రాజమౌళి తెలిపారు. పురాణాల నేపథ్యాన్ని ఆధునిక యాక్షన్ అడ్వెంచర్ శైలిలో మేళవిస్తూ భిన్న కాలప్రవాహాలను కలిపే కథగా 'వారణాసి' రూపుదిద్దుకుంటోందని చెప్పారు. 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా మూవీ విడుదల కానుంది.



# బాలయ్య, పూరి కాంబినేషన్?

టాలీవుడ్‌లో మాస్ ఇమేజ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన నందమూరి బాలకృష్ణ, డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తో మరోసారి చేతులు కలపబోతున్నారనే వార్తలు ఫిలిం నగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుందన్న ప్రచారం ఆసక్తి రేకెత్తిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన పైసా వసూల్ బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాన్ని అందుకున్నప్పటికీ, బాలయ్యను స్టైలిష్ మరియు డిఫరెంట్ అవతార్‌లో చూపించడంలో పూరీ విజయం సాధించారు. ఆ సినిమాతో ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఏర్పడిందని అప్పట్లోనే ఇండస్ట్రీలో టాక్ వినిపించింది. ఇప్పుడు ఆ బాండింగ్ రెండో సినిమాకు దారితీస్తుందా? అన్నది చర్చనీయాంశమైంది.ప్రస్తుతం పూరీ జగన్నాథ్ ఫామ్‌లో లేకపోయినా, ఆయన ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్, పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌పై బాలకృష్ణ నమ్మకం ఉంచినట్లు సమాచారం. సరైన కథతో వస్తే పూరీతో మరోసారి పని చేయడానికి బాలయ్య సిద్ధంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. అఖండ విజయంతో బాలకృష్ణ కెరీర్‌లో కొత్త ఊపు వచ్చింది. యంగ్ డైరెక్టర్లతో కలిసి తన ఇమేజ్‌కు తగ్గ కథలను ఎంచుకోవడం ఆయన విజయాలకు ప్రధాన కారణంగా మారింది. ఇటీవల కాలంలో కథ ఎంపికలో బాలయ్య చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడి పేరు కంటే కథలోని కొత్తదనం, పాత్ర బలానికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని సమాచారం. ఇక పూరీ జగన్నాథ్ విషయానికి వస్తే, ఆయన ప్రస్తుతం విజయ్ సేతుపతితో ఓ కొత్త ప్రాజెక్ట్ తెరకెక్కిస్తున్నారు.

# కల్కి-2 షూటింగ్‌లో బచ్చన్, కమల్




పాన్ ఇండియా లెవల్లో భారీ విజయాన్ని అందుకున్న 'కల్కి 2898 -2' సీక్వెల్ షూటింగ్ శరవేగంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, విశ్వనటుడు కమల్ హాసన్ సెట్స్‌లో కలుసుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో 'కల్కి 2' షూటింగ్ మొదలైనట్లు తెలుస్తుంది. ఈ షెడ్యూల్‌లో అమితాబ్ బచ్చన్ (అశ్వత్థామ), కమల్ హాసన్ (సుప్రీమ్ యాస్కిన్) మధ్య కీలక సన్నివేశాలను దర్శకుడు నాగ అశ్విన్ చిత్రీకరిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో భారీ విజయాన్ని అందుకున్న 'కల్కి 2898 ౦ఆ' సీక్వెల్ షూటింగ్ శరవేగంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, విశ్వనటుడు కమల్ హాసన్ సెట్స్‌లో కలుసుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో 'కల్కి 2' షూటింగ్ మొదలైనట్లు తెలుస్తుండగా.. ఈ షెడ్యూల్‌లో అమితాబ్ బచ్చన్ (అశ్వత్థామ), కమల్ హాసన్ (సుప్రీమ్ యాస్కిన్) మధ్య కీలక సన్నివేశాలను దర్శకుడు నాగ అశ్విన్ చిత్రీకరిస్తున్నారు. అమితాబ్ బచ్చన్ తన బ్లాగ్ ద్వారా ఈ ఫోటోలను షేర్ చేస్తూ.. 'దాదాపు 40 ఏళ్ల తర్వాత మళ్ళీ కమల్ హాసన్‌తో కలిసి పనిచేయడం గొప్ప అనుభూతినిస్తోంది. చివరిసారిగా మేమిద్దరం 1985లో 'గిరఫ్తార్' సినిమాలో కలిసి నటించాం' అని రాసుకొచ్చారు. ఇక అమితాబ్ షేర్ చేసిన ఫోటోలలో ఇద్దరు స్టార్స్ ఆత్మీయంగా కౌగిలించుకోవడం, సరదాగా ముచ్చటించుకోవడం కనిపిస్తోంది. ఇందులో బిగ్ బీ తన అశ్వత్థామ గెటప్‌లో కనిపించబోతున్నాడు.

# 'ఆదిత్య 999 మ్యాక్స్'... క్రిష్ దర్శకత్వంలో బాలయ్య వారసుడి ఎంట్రీ?

టాలీవుడ్‌లో గత దశాబ్ద కాలంగా వినిపిస్తున్న అతిపెద్ద ప్రశ్న.. 'నందమూరి మోక్షజ్ఞ ఎంట్రీ ఎప్పుడు?'. ఆ నిరీక్షణకు తెరదించుతూ, నందమూరి బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ తేజ తన సినీ ప్రస్థానాన్ని ఒక సంచలన ప్రాజెక్టుతో ప్రారంభించబోతున్నాడనే వార్త ఫిల్మ్ నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. కేవలం ఒక మామూలు కమర్షియల్ సినిమాతో కాకుండా... లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు సృష్టించిన 'ఆదిత్య 369' మ్యాజిక్‌ను మళ్ళీ వెండితెరపై ఆవిష్కరిస్తూ, 'ఆదిత్య 999 మ్యాక్స్' అనే భారీ ఫ్రాంచైజీలోకి మోక్షజ్ఞ అడుగుపెడుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి దర్శకత్వ బాధ్యతలను క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి చేపట్టబోతున్నట్లు సమాచారం. గతంలో 'గౌతమీపుత్ర శాతకర్ణి' వంటి చారిత్రాత్మక చిత్రంతో బాలయ్యకు మైలురాయి లాంటి విజయాన్ని అందించిన క్రిష్, ఇప్పుడు మోక్షజ్ఞను ఎలా ప్రెజెంట్ చేస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. సైన్స్ ఫిక్షన్ కథాంశానికి మాస్ ఎలిమెంట్స్‌ను జోడించి, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమాను రూపొందించేందుకు పక్కా ప్లాన్ సిద్ధమైనట్లు టాక్. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో సాగే ఈ కథలో విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉండబోతున్నాయని సమాచారం.భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా హై టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. గతంలో బాలయ్య స్వయంగా ఈ కథపై ఆసక్తి చూపించినప్పటికీ, ఇప్పుడు తన వారసుడిని ఈ ప్రాజెక్టు ద్వారా లాంచ్ చేయడం బెటర్ అని ఆయన భావిస్తున్నట్టు సమాచారం.



# జోరు మీదున్న కిరణ్ అబ్బవరం



టాలీవుడ్‌లో సక్సెస్ ఒక్కటి పడితే హీరోల మార్కెట్ విలువ ఎలా పెరుగుతుందో మరోసారి చర్చకు దారితీసింది. యువ హీరో కిరణ్ అబ్బవరం. వరుసగా మంచి విజయాలు అందుకుంటూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఫుల్ క్రేజ్‌ను ఆస్వాదిస్తున్నారని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల వచ్చిన 'క', 'కె ర్యాంప్' సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలు సాధించడంతో కిరణ్ అబ్బవరం మార్కెట్ గణనీయంగా పెరిగిందని సమాచారం. కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే కథలు, అందులో కామెడీ?ఎమోషన్?సెంటిమెంట్ మేళవింపుతో ఆయన ఎంచుకునే స్క్రిప్ట్స్ నిర్మాతలకు నమ్మకం కలిగిస్తున్నాయంటున్నారు. కిరణ్‌తో సినిమా చేస్తే మినిమమ్ గ్యారెంటీ' అన్న భావన కొందరు నిర్మాతల్లో ఏర్పడిందని ఇండస్ట్రీ టాక్. దీంతో ఆయనకు భారీ ఆఫర్లు వస్తున్నాయని ప్రచారం. తాజా సమాచారం ప్రకారం, కిరణ్ అబ్బవరం ప్రస్తుతం ఒక్కో సినిమాకు దాదాపు రూ. 12 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుకుంటున్నారట. ఇటీవల ఓ ప్రముఖ నిర్మాణ సంస్థతో కుదిరిన ఒప్పందంలో కూడా ఇదే స్థాయిలో పారితోషికం తీసుకున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. 'కె ర్యాంప్' తర్వాత కిరణ్ అబ్బవరం మరో రిఫ్రెషింగ్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ప్రస్తుతం ఆయన 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో 'మ్యాడ్' ఫేమ్ శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటిస్తున్నారు.ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తుండగా, సంగీతాన్ని మణిశర్మ అందిస్తున్నారు. కథను 'బేబీ' ఫేమ్ సాయి రాజేష్ అందిస్తున్నారు. నిర్మాత ÷ూఐఔతో కలిసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతోంది. చెన్నై నేపథ్యంగా సాగే ఈ లవ్ స్టోరీలో ఫస్ట్ లవ్, రిలేషన్‌షిప్స్‌లోని కొత్త కోణాన్ని చూపించనున్నట్లు విడుదలైన గ్లింప్స్ సూచిస్తోంది. యంగ్ హీరోల్లో కిరణ్ అబ్బవరం, సరైన కథల ఎంపికతో ముందుకెళ్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రెమ్యునరేషన్ పెంపుపై వస్తున్న వార్తలు నిజమైతే, ఇది ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా మారే అవకాశం ఉంది.మొత్తానికి, వరుస విజయాల జోరుతో కిరణ్ అబ్బవరం టాలీవుడ్‌లో తన మార్కెట్ విలువను మరింత స్టాం÷-రగ్ చేసుకుంటున్నాడని చెప్పవచ్చు.




# కేరళ స్టోరీ మూవీపై హైకోర్టు విచారణ

## ముందుగా కోర్టులో చిత్ర ప్రదర్శనకు ఆదేశం

'ది కేరళ స్టోరీ 2' విడుదలకు ముందు కోర్టులో ప్రదర్శించాలని కేరళ హైకోర్టు పేర్కొంది. ఈ సినిమాలో కేరళను తప్పుగా చూపించారని ఆరోపణలు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయనే రాష్ట్ర ప్రజల ఆందోళనలను విస్మరించలేమని కోర్టు పేర్కొంది.ఈ సినిమా సెన్సార్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం కేరళ హైకోర్టులో విచారణ జరిగింది. కోర్టులు సాధారణంగా సినిమాలకు సంబంధించి భావవ్యక్తీకరణ స్వేచ్ఛ విషయంలో జోక్యం చేసుకోదు. కానీ.. ఈ సినిమా టైటిల్‌లో కేరళ రాష్ట్రం పేరు ఉపయోగించారని ఈ నేపథ్యంలో దీనిపై విచారణకు అంగీకరించినట్లు పేర్కొంది. ఫిబ్రవరి 25న 'ది కేరళ స్టోరీ 2'ను కోర్టులో ప్రదర్శించాలని ఆ తర్వాతే దీని సెన్సార్ విషయంలో నిర్ణయం తీసుకోగలమని తెలిపింది. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఇటీవల 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా రూపొందింది 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్'. టీజర్, ట్రైలర్లు విడుదలయ్యాక ఈ మూవీ కూడా చర్చనీయాంశంగా మారింది. దీనిపై తాజాగా.. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీనిపై స్పందించారు. ఈ సినిమాపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. దీన్ని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 27న ఈ చిత్రం విడుదల కానుంది.

-----

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613